



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 20-10-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 36 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అవినీతి లేకుండా

# పారదర్శక విధానం

## నూతన ఇసుక విధానంపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : ఇసుక తవ్వకాలు, సరఫరాలో ఎక్కడా అవినీతికి తావు ఉండొద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరలో, పూర్తి పారదర్శక విధానం ఉండాలని అన్నారు. అలాగే ఇసుక సరఫరాలో ఎఫిషియన్సీ పెంచాలని, నాణ్యమైన ఇసుకనే సరఫరా చేయాలని సూచించారు. ఇసుక రీచ్‌లు సామర్థ్యం పెంచితే పెద్ద పెద్ద కంపెనీలు వస్తాయని, వీలుంటే కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ కూడా వస్తుందని సీఎం అంచనా వేశారు. ఈ మేరకు నూతన ఇసుక విధానంపై తన క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సోమవారం సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో అధికారులకు మంత్రులకు సీఎం పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. సమీక్ష సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ..' ఇసుర తవ్వకాల్లో పారదర్శక విధానాన్ని అమలు చేయాలి. రవాణా వ్యయం ఎక్కువగా ఉంటుంది. చలాన్ కట్టి ఎవరైనా వచ్చి ఇసుక తీసుకుపోయే విధంగా ఉండాలి. ఏ రేటుకు అమ్మాలి? అన్నది నియోజకవర్గాలు లేదా ప్రాంతాల వారీగా నిర్ధారణ చేయాలి. అంతకన్నా ఎక్కువ రేటుకు అమ్మితే ఎస్ఈబీ రంగ ప్రవేశం చేస్తుంది. ఎవరికి వారు రీచ్‌కు వచ్చి కావాల్సిన ఇసుక తీసుకుపోవడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సదుపాయాలు కల్పించాలి. కాంట్రాక్టర్ స్టాండ్‌బై రవాణా సదుపాయం కూడా కల్పించాలి. ఆ నియోజకవర్గంలో నిర్దేశించిన ధర కంటే ఎక్కువకు అస్సలు అమ్మడానికి వీల్లేదు.

ప్రభుత్వ నిర్మాణాలు, బలహీన వర్గాల ఇళ్లకు సబ్సిడీపై ఇసుక సరఫరా చేయాలి. టోకెన్లు ఇచ్చి ఇసుక సరఫరా చేయవచ్చు. స్థానికంగా ఉన్న వారికి ఇసుక అవసరమైతే, వారికి కూపన్లు ఇచ్చి, వాటిపై సబ్సిడీ ధరకు ఇసుక సరఫరా చేయొచ్చు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు ఎన్ని కిలోమీటర్ల పరిధి వరకు సబ్సిడీ ధరపై ఇసుక సరఫరా చేయవచ్చనే విషయాన్ని పరిశీలించాలి.' అని పేర్కొన్నారు. సమీక్షలో ఈ అంశాలన్నింటినీ ప్రస్తావించిన సీఎం వైఎస్ జగన్, ఇసుక విధానం ఖరారుకు ముందు పత్రికా ప్రకటన ఇచ్చి, ప్రజల సూచనలు, సలహాలు పొందడంతో పాటు, వారి అభిప్రాయం కూడా తీసుకోవాలని మంత్రుల బృందాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పేర్ని నాని, కొడాలి నానితో పాటు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

## వరద ప్రాంతాల్లో ఉచిత రేషన్

### వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ ఏరియల్ సర్వే



అమరావతి : వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో పరిస్థితిని సీఎం పరిశీలించారు. సీఎం వెంట హోమ్ మంత్రి సుచరిత, పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని, అధికారులు ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు భారీ వర్షాలు, వరదలపై అధికారులు, మంత్రులతో సమీక్షజరిపిన విషయం తెలిసిందే. వరద

తరువాయి 2లో..

## రోగుల నుంచి తీసుకున్నదానికి 10 రెట్లు పెనాల్టీ

అమరావతి : డబ్బులు కడితేనే చేర్చుకుంటామన్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నెట్‌వర్క్ ఆసుపత్రులపై ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీరియస్ అయ్యింది. ఆరోగ్య శ్రీ ఉన్నా మొదట డబ్బులు కట్టాలని తర్వాతే రీయింబర్స్‌మెంట్ పెట్టుకోవాలని ఆసుపత్రులు ఉద్యోగులకు సూచిస్తున్నట్లు సమాచారం. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ఆరోగ్య శ్రీ ట్రస్ట్

తరువాయి 2లో..

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు!

### స్పీకర్ తమ్మినేని సీతారాం



అమరావతి : కార్పొరేషన్ల ఏర్పాటుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బీసీలు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్నారన్నారు. గతంలో దళితులు, బీసీలు

తరువాయి 2లో..



## సిట్ దర్యాప్తు పునఃప్రారంభం

- సిట్ దర్యాప్తునకు సమాచారం ఇవ్వాలి
- సిట్ దర్యాప్తు బృందం అధ్యక్షులు విజయ్‌కుమార్

విశాఖపట్నం : భూ ఆక్రమణలపై సిట్ దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసేందుకు దర్యాప్తు బృందానికి సమాచారం అందజేయాలని సిట్ బృందం అధ్యక్షులు విజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సర్క్యూట్ హౌస్ లో సోమవారం జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో ఆయన సమీక్షించారు. కరోనా

తరువాయి 2లో..

## తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షునిగా

# కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి: ఏపీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడిగా టీడీఎల్పీ ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడు నియమితులయ్యారు. తెలంగాణ అధ్యక్షుడిగా ఎల్.రమణ రెండోసారి కొనసాగనున్నారు. ఈ మేరకు అధినేత చంద్రబాబు పార్టీ కమిటీలను ప్రకటించారు. 27 మంది సభ్యులతో తెదేపా కేంద్ర కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మరో 25 మందితో తెదేపా పొలిట్ బ్యూరో ఏర్పాటు చేశారు. 31 మందితో తెలంగాణ తెదేపా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. తెతెదేపా సమన్వయ కమిటీలో ఆరుగురు సభ్యులను నియమించారు. జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు కొనసాగనుండగా.. ఆరు గురిని ఉపాధ్యక్షులుగా నియమించారు.

పార్టీ సీనియర్ నేతలు కావలి ప్రతిభా భారతి, గల్లా అరుణ కుమారి, డీకే సత్యప్రభతోపాటు కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, నాగేశ్వరరావు, కాశీ నాథ్‌కు అవకాశం కల్పించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారాలోకేశ్‌కు మరోసారి అవకాశం కల్పించగా.. యువనేత రామ్మోహన్ నాయుడును జాతీయ కార్యవర్గంలోకి తీసుకొని జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియ మించారు.

వీరితోపాటు వర్ల రామయ్య, నిమ్మల రామానాయుడు, రవిచంద్ర, కొత్తకోట దయాకర్‌రెడ్డి, బక్కాని నర్సింహులను జాతీయ ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. కంబంపాటి రామ్మోహన్ రావుకు జాతీయ రాజకీయ వ్యవహారాల ప్రధానకార్యదర్శి బాధ్యతలను అప్పగించారు. సంస్థాగత రాజకీయ కార్యదర్శిగా టీ జనార్ధన్‌ను నియమించారు. పార్టీ జాతీయ కోశాధికారిగా శ్రీరామ్‌కు బాధ్యతలు అప్పగించారు.

మరోవైపు తెదేపా పొలిట్ బ్యూరోలోకి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, కళా వెంకట్రావు, బొండా ఉమా, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బాలకృష్ణ, గల్లా జయదేవ్, ఫరూక్, రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర ,గుమ్మడి సంధ్యారాణి తదితరులను తీసుకున్నారు. పార్టీ అధికార ప్రతినిధులుగా ఆరుగురికి అవకాశం కల్పించారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబుతోపాటు తెలంగాణ నుంచి నర్సిరెడ్డి, జ్యోత్స్న, ప్రేమ్‌కుమార్ జైన్, నజీర్, దీపక్‌రెడ్డిలకు అవకాశం కల్పించారు. క్రమశిక్షణ సంఘం ఛైర్మన్‌గా బచ్చుల అర్జునుడుకు బాధ్యతలు అప్పగించగా.. మునిరత్నం,గుంటిపల్లి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావును సభ్యులుగా నియమించారు.

## ముక్కు ద్వారా కరోనా టీకా..!

దిల్లీ: కరోనా వైరస్ కట్టడి కోసం ముక్కు ద్వారా ఉపయోగించే టీకా చివరిదశ ప్రయోగాలను దేశంలో భారీస్థాయిలో చేపట్టనున్నారు. ప్రాథమిక దశ తర్వాతి దశ ట్రయల్స్‌ను భారత్‌కు చెందిన ఫార్మా సంస్థలు సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత్ బయోటెక్ చేపట్టనున్నట్టు కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) త్వరలోనే అనుమతించనుంది.

కొద్దినెలల వ్యవధిలోనే దేశంలో 'ఇంట్రా నాసల్ కొవిడ్ వ్యాక్సిన్' అందుబాటులోకి రావచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆఖరి దశ ప్రయోగాల్లో 30 నుంచి 40 వేల మంది వలెంటీర్లపై ప్రయోగించే అవకాశముందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న మూడో దశ వ్యాక్సిన్ ప్రయోగాలు అన్నీ ఇంజక్షన్ రూపంలో ఉన్నవే అని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

ఈ నేపథ్యంలో ఇంట్రానాసల్ కొవిడ్ వ్యాక్సిన్ ప్రయోగాలను తాము చేపట్టనున్నట్టు భారత్ ప్రకటించడం ప్రాముఖ్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా రష్యాకి చెందిన కొవిడ్-19 వ్యాక్సిన్ మూడో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రయోగాలు భారత్‌లో నిర్వహించేందుకు అనుమతులు అభించినట్టు డాక్టర్ రెడ్డీస్ సంస్థ ప్రకటించిన సంగతి తెలిసిందే. దేశంలో కరోనా కేసులు 75.5 లక్షలకు పైబడిన నేపథ్యంలో.. వాడేందుకు అనువుగా ఉండే నాసల్ కొవిడ్ వ్యాక్సిన్ త్వరలోనే అందుబాటులోకి రాగలదని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# స్పందన కార్యక్రమానికి 152 వినతులు

## జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి



శ్రీకాకుళం : స్పందన కార్యక్రమానికి 152 వినతులు వచ్చినట్లు జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన విభాగంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖకు చెందినవి 31 కాగా, పౌర సరఫరాల శాఖవి 19, ఇతర శాఖలకు 102 సంబంధించి వినతులు ఉన్నాయని తెలిపారు. కరోనా నేపథ్యంలో ప్రజలు జిల్లా ప్రధాన కేంద్రానికి రాకుండా ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా వినతులు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పిలుపునిచ్చిన సంగతి విదితమే. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఫోన్ చేసి 152 మంది తమ ఫిర్యాదులను తెలియజేసారని తెలిపారు.

**వాటి వివరాలు ఇలా...** మిలియాపుట్టి మండలం జాడుపల్లి నుండి టి.సత్తయ్య, డప్పుకళాకారుల పింఛను మంజూరుచేయాలని కోరారు. కంచిలి మండలం మఠం సరియాపల్లి నుండి జె.దేవీప్రసాద్, గ్రామంలో డ్రైనేజి నిర్మించాలని కోరారు. శ్రీకాకుళం, ఆదివారం పేట నుండి కళ్యాణి, కృష్ణానగర్ నుండి వై.శ్రీలక్ష్మి, త్రాగునీటి సదుపాయం కలిగించాలని కోరారు. సరుబుజ్జిలి మండలం నుండి కె.వరహాలరావు, పి.ఎం. కిసాన్ యోజన 4వ విడత త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. గార మండలం సతివాడ గ్రామం నుండి కె.అప్పన్న, తనకు వృధ్ధాప్యపు పింఛను మంజూరు చేయాలని కోరారు. జలుమూరు మండలం శ్రీముఖలింగం నుండి ఎన్.రాజశేఖర్ అంగన్వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. కోటబొమ్మాళి నుండి ఎన్.ఎల్లన్ననాయుడు, వృధ్ధాప్యపు పింఛను మంజూరు చేయాలని కోరారు. కొత్తూరు మండలం పారాపురం నుండి కళ్యాణి తనకు వితంతు పింఛను మంజూరు చేయాలని కోరారు.కంచిలి మండలం కొజ్జరియా నుండి ఇ.హేమావతి, వై.ఎస్.ఆర్. చేయూత మంజూరు చేయాలని కోరారు. రాజాం మండలం కంచరాం నుండి కె.దివ్య, పెళ్ళికానుక పథకాన్ని మంజూరు చేయాలని కోరారు. నందిగాం మండలం దిమిడిజోల నుండి కె.గురుమూర్తి, టెక్కలి పట్నంలో తీసుకున్న బ్యాంకు రుణానికి వడ్డీ రాయితీ కల్పించాలని కోరారు. స సోంపేట మండలం బారువ నుండి ఎ.హేమరాజు, తనకు ఫిబ్రవరి 2020 వరకు మాత్రమే వృధ్ధాప్యపు పింఛను వచ్చిందని, మార్చి నండి పింఛను ఆగిపోయిందని తనకు పింఛను మంజూరు చేయవలసినదిగా కోరారు. గార మండలం హుకుంపేట నుండి జి.లక్ష్మి, గ్రామంలో మంచి నీటి సదుపాయం కలిగించాలని, సి.సి.రోడ్లు నిర్మించాలని కోరారు. పాలకొండ వెంకంపేట, 20వ వార్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సి.హెచ్.అచ్యుతరావు కోరారు. మిలియాపుట్టి మండలం కొత్తమారేడిపేట నుండి పి.దమయంతి, కాపునేస్తం మంజూరు చేయాలని కోరారు. సంతకవిటి మండలం గరికపాడు నుండి ఎం.లక్ష్మునాయుడు, కొత్తూరు మండంల సైరిగాం నుండి కె.గోవిందరావు, తమకు రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. శ్రీకాకుళం, పుప్పాల వీధి నుండి ఎం.లక్ష్మి, వై.ఎస్.ఆర్.చేయూత మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం హెచ్ సెక్షన్ నుండి జల్లేపల్లి మాధవి, స్పందన విభాగం సూపర్ వైజర్ బి.వి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## వరద ప్రాంతాల్లో ఉచిత రేషన్

కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమ రాష్ట్రానికి సాయం చేయాల్సిందిగా కేంద్రానికి లేఖ సైతం రాశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ. 4450 కోట్ల నష్టం జరిగిందని, తక్షణ అవసరాకిందవెంటనే రూ.2250 కోట్లు సాయం అందించాల్సిందిగా సీఎం జగన్ కేంద్రాన్ని కోరారు. వరద నష్టం అంచనాకు కేంద్ర బృందాన్ని పంపాల్సిందిగా లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పలు అంశాలను కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాకు రాసిన లేఖలో సీఎం వైఎస్ జగన్ వివరించారు. ఇప్పటికే కరోనా కారణంగా ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని వరదలు ముందచెత్తడంతో తీవ్రంగా నష్టపోయామని అమిత్ షా దృష్టికి తీసుకుపోయారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు!

ముఖ్యమంత్రులు అయినప్పటికీ బహుజనులకు సరైన ప్రాధాన్యత దక్కలేదని తెలిపారు. అక్టోబర్ 18 సువర్ణాక్షరాలతో లిఖించిన రోజని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సరైన గౌరవం దక్కిన రోజని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గొప్ప మానవతావాది అని, వెనుకబడిన తరగతుల మహానాయకుడని పేర్కొన్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లతో పాటు రాజ్యసభ సీట్ల కేటాయింపుల్లో బీసీలకే ప్రాధాన్యతనిచ్చినట్టు వివరించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి వెనుకబడిన కులాల వారికి గుర్తింపు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోగుల నుంచి తీసుకున్నదానికి 10 రెట్లు పెనాల్టీ

ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నెట్‌వర్క్ ఆసుపత్రులకు హెచ్చరికలు జారీ చేసింది. డబ్బులు తీసుకోవడం, క్యాష్ పేమెంట్ డిమాండ్ చేయడం లాంటివి చేస్తే చర్యలు ఉంటాయని పేర్కొంది. రోగుల వద్ద తీసుకున్న డబ్బులకు 10 రెట్లు ఎక్కువ పెనాల్టీ వేస్తాం అని హెచ్చరికలు జారీ చేసింది. అలాంటి ఆసుపత్రులను ప్రభుత్వం నుంచి లభించే అన్ని స్కీంల నుంచి మూడు నెలలు సస్పెండ్ చేయాలని నిర్ణయించాయి. ఈనెల 13న ఆరోగ్య శ్రీ ట్రస్ట్ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ. 31 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇప్పటికే ఆసుపత్రుల బకాయిలు దాదాపు చెల్లించిన ప్రభుత్వం..మరికొద్ది రోజుల్లో మరో 16 కోట్ల రూపాయల విడుదల చేయనుంది.

## సిట్ దర్యాప్తు పునఃప్రారంభం

నేపథ్యంలో సిట్ దర్యాప్తు కొనసాగలేదని దర్యాప్తును తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు బృందం సభ్యులు వై.వి.అనూరాధ, రిట్కెర్డ్ జడ్జి టి. భాస్కరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. ప్రసాద్, విశాఖపట్నం ఆర్డీవో పెంచల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# 66వ వార్డులోని రహదారి డ్రైనేజీల సమస్యలను పరిష్కరించాలి




గాజువాక: నియోజకవర్గం 66వ వార్డులోని రహదారులు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, కార్పొరేటర్ అభ్యర్థి షౌకత్ అలీ, సీనియర్ నాయకులు పేరం రామకృష్ణారెడ్డి జోన్5 జోనల్ కమిషనర్కి శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జెడ్సీ ని కలిసి డ్రైనేజీ,రోడ్ల మరమ్మతులు చేయాలని కోరారు. వార్డులో యూ జి డి లైన్ కొరకు తవ్విన రోడ్లను పూడ్చినప్పటికీ వర్షాల కారణంగా గోతులుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. దీనివలన ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారాయని తెలియజేస్తూ వినతిపత్రం అందజేసినట్లు షౌకత్ అలీ పేర్కొన్నారు. ఈ సమస్యపై జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ స్పందించారని,ఒక వారంలో రోడ్లు, డ్రైనేజీ మరమ్మత్తుల పనులను పూర్తి స్థాయిలో జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో వార్డ్ వైకాపా నేతలున్నారు.



*బి.సీ కార్పొరేషన్ల ఛైర్మన్లమ మరియు డైరెక్టర్స్ జాబితాను ప్రకటిక సందర్భంగా విశాఖపట్నం , పార్క్ హెూటల్ జం., లో ఉన్న శ్రీ.శే. వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం లో పాల్గొన్న విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ కార్యక్రమానికి ఛైర్మెన్స్ కోలా గురువులు, బొడ్డేటి ప్రసాద్, పిల్లి సుజాత, శాసన సభ్యులు అమర్నాథ్, అదీప్ రాజ్ , అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్తలు, మాజీ శాసన సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.*

## మానవత్వ దృక్పథం ఉన్న వ్యక్తులతో సమాజం అభివృద్ధి చెందుతుంది

### -ట్రాఫిక్ సి ఐ పెద్ది రెడ్ల ఈశ్వరరావు



గాజువాక: స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సీఐ పెద్ది రెడ్ల ఈశ్వర రావు చేతుల మీదుగా ప్రజా వేగు పట్టా రామ అప్పారావు వితరణ చేసిన హెూల్డింగ్ మంచాన్ని అగనంపూడి గ్రామానికి చెందిన స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుడు ఇల్లపు రమణకు అందజేయడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి ఐ పెద్దిరెడ్ల ఈశ్వరరావు మాట్లాడుతూ ఇల్లపు రమణ, సుమారు ఏడు సంవత్సరాల నుండి ఎటువంటి ఆదాయం లేకుండా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆ పరిస్థితి చూసి చలించి, ప్రజా వేగు పట్టా రామఅప్పారావు హెూల్డింగ్ మంచాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు.

పట్టా రామ అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఏ డి సి ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, కోపరేటివ్ స్టోర్ మాజీ డైరెక్టర్ కాసా పద్మరాజు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకుడు దువ్వాడ గణేష్, ,మహిళా మండలి నాయకురాలు దాసరి జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరచిన విద్యార్థినిని అభినందించిన డిఇఒ



మధురవాడ : విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని డిఇఒ బి. లింగేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు, సోమవారం మహా విశాఖ 6 వ వార్డ్ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఇక్కడే చదివి పాట్నా ఐఐటి లో సీటు సంపాదించిన కె.స్వాతిని అయన అభినందించారు, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు యమ్.రాజబాబు సొంత నిధులు నుంచి ఒక లక్ష రూపాయల చెక్కుని డిఇఒ లింగేశ్వరరెడ్డి చేతులు మీదుగా అందించారు, ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ఇటువంటి మట్టిలో మాణిక్యాలును ఉపాధ్యాయులు వెలికితీయలన్నారు, విద్యతోనే ఉన్నత శిఖరాలను చేరుకోగలమని తెలిపారు, ఈ సందర్భంగా విద్యార్థిని తండ్రి ఆటో డ్రైవర్ పనిచేస్తూ బాగా చదివించునందుకు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ. జయప్రద, పాఠశాల పియంసి ఛైర్మన్ మరుపిల్లి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు పిళ్లా సూరిబాబు, సభ్యులు కిల్లాన పోలినాయుడు, యు.శంకర్, పీడి రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీట్, జెఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన మన్యం విద్యార్థులకు ఎంపీ అభినందనలు



కొయ్యూరు : నీట్, జెఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన మన్యం విద్యార్థులను అరకు ఎంపి గొడ్డేటి మాధవి అభినందించారు. విశాఖజిల్లా జికెవీధి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన శెట్టి నాని ప్రసాద్ జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో 12వ ర్యాంక్ సాధించగా, పెదబయలు మండలం కుడాసింగి గ్రామానికి చెందిన జర్సింగి వేణుప్రకాష్ నీట్ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చారు. మన్యం విద్యార్థులకు ప్రతిభ కనబర చడం గర్వించదగ్గ విషయమన్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచిన వీరిద్దరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నాణ్యమైన ఆహారం అందజేయాలి

## మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు



అచ్యుతాపురం : వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని వైసిపి నాయకులు , మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు అన్నారు . సోమవారం ఆయన మండల కేంద్రమైన అచ్యుతాపురం కూతవేటు దూరంలో ఉన్న వెదురువాడలో ఆర్ఆర్ ఫుడ్ కోర్ట్ హెూటల్ ను ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేశంశెట్టి శంకరరావు , ద్వారపురెడ్డి బాబ్జి అన్నవరం రాజు , మైనర్ రాజు , గంగూలీ శ్రీను , కాసుబాబు తదితరులు పాల్గొన్నారు



**జీవీఎంసీ ఎలక్షన్లు గత ఎనిమిది సంవత్సరాలుగా లేకపోవడంవల్ల విశాఖ అభివృద్ధి కుంటుపడుతుందని ఎలక్షన్ పెట్టాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ కి లేఖవైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ ని కలిసిన రాష్ట్ర అధ్యక్షుడువెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అహ్మద్‌ఈ విషయంలో వైఎస్ఆర్ సిపి మద్దతు కోరిన అహ్మదుమ్ఖ్యంగా బీహార్లో అసెంబ్లీ ఎలక్షన్ జరుగుతున్న జరుపుతున్నప్పుడు విశాఖను ఎందుకు జరగకూడదని ఎలక్షన్ కమిషన్ కి లేఖకరోనా కట్టడికి ప్రభుత్వ పథకాల అమలుకు రోడ్ల అభివృద్ధికి అలాగే ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఎలక్షన్లో అవసరమని చెప్పారువిశాఖలోని 91 వార్డులకు తక్షణం ఎలక్షన్లు జరపాలని మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక కావాలని డిమాండ్ చేశారుగత ఎనిమిది సంవత్సరాలుగా ప్రత్యేక అధికారులతో పరిపాలన జరపడంవిశాఖలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ం**

# నగరాల కార్పొరేషన్ ఛైర్-పర్సన్‌ను అభినందించిన సంఘం పెద్దలు



మధురవాడ : ఆంధ్రప్రదేశ్ నగరాల కార్పొరేషన్ ఛైర్-పర్సన్ గా నియమితులైన పిళ్ళా.సుజాత సత్యనారాయణ దంపతులను సోమవారం రాష్ట్ర నగరాల సంఘం పెద్దలు వారి ఇంటి వద్ద మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ నగరాల కార్పొరేషన్ ఛైర్-పర్సన్ గా మహిళకు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యాక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు, విశాఖపట్నం జిల్లా నగరాల సంఘం అధ్యక్షుడు పోతిన వెంకట్రావు (సుమన్ వెంకట్రావు), మాజీ కార్పోరేటర్ జగుపిల్ల అప్పలరాజు, పోతిన రామారావు, వాండ్రాసి రవికుమార్, తమ్మిన శ్రీనివాసరావు, దుర్గాసి రాము, పోతిన శివ, వెంకటరామారావు, బైపిల్లి ప్రసాద్, నాగోతి లక్ష్మణరావు, పోతిన తాతబాబు, ఇలిపిల్లి నానాజి, వాండ్రాసి కొండలరావు, తమ్మిన అప్పలరాజు తదితరులు పాల్గొని సన్మానం చేసి అభినందించారు.

# నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న దృశ్యం

గాజువాక : నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవిదంగా కృషి చేయాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. సోమవారం గాజువాక నియోజకవర్గ బిజెపి సమీక్ష సమావేశం శ్రీ వర్షిని కళ్యాణ మండపంలో నిర్వహించారు. సీనియర్ నాయకులు గోలి శంకర రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక బిజెపి కన్వీనర్ డా.కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో గల 20 వార్డుల వార్డు స్థాయి కమిటీ వివరాలు,శక్తి కేంద్ర ప్రముఖ్ ల వివరాలు ,బూత్ కమిటీ వివరాలు వార్డ్ అధ్యక్షులు వెంటనే అందజేయాలని చెప్పారు. నియోజకవర్గ సమస్యలపై మనమందరం, జనసేన నాయకులతో కలసి అదికారుల దృష్టికి తీసుకొని వెల్లి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రేపు రాబోయే కార్పొరేటర్ ఎలక్షన్లు మేయర్ పీఠం దక్కించుకోవాలని అన్నారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు డాక్టర్.శేషు ప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద బలహీన బడుగు వర్గ ప్రజలకు అందేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి,దీనంకొండ.కృష్ణంరాజు,మాజీ కన్వీనర్ శశిదరన్ పిల్లై, కో-కన్వీనర్ గూటూరు శంకరరావు,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వర్రి లలిత,వార్డు కార్పొరేటర్ అభ్యర్థులు డాక్టర్ .గొర్లె.సత్యనారాయణ,సిరసపల్లి. నూకరాజు, దీనంకొండ.పావని, సోంబాబు,వార్డు అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రసాద్ శర్మ,అప్పలరాజు, జిలకర్ర.రమణ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పోర్ట్ ట్రస్ట్ కార్యదర్శిగా
# వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం : పోర్ట్ ట్రస్ట్ నూతన కార్యదర్శిగా (సెక్రెటరీ) టి. వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లోనే సీనియర్ పెర్సనల్ ఆఫీసర్, సెక్రటరీ ఇంఛార్జి గా బాధ్యతలు నిర్వహించారు. ఏడాది క్రితం ఆయన సెక్రటరీ గా పదోన్నతి పై గుజరాత్ లోని కాండ్లా పోర్ట్ కు బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం ఆయన తిరిగి సెక్రెటరీగా విశాఖ పట్నం పోర్ట్‌కు రావడం పట్ల పోర్ట్ ఉద్యో గులు, ఉన్నతాధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదుకోవాలి

అనకాపల్లి : కరోనా కష్ట కాలంలో జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శంకర్ ప్రసాద్ కోరారు. జివియంసి బాలికోన్నత పాఠశాలలో వాసవీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 1991-95 బ్యాచ్ విద్యార్థుల సాయంతో ప్రైవేట్ ఉపాధ్యాయులకు పరకులు పంపిణీ చేశారు.

# చిరు వ్యాపారాలను ప్రజలంతా ఆదరించాలి



లక్కీ ఫ్యాన్సీ స్టోర్ ను ప్రారంభిస్తున్న సీపీఐ నేత ఏ.జె.స్టాలిన్

గాజువాక : చిరు వ్యాపారులను ప్రజలంతా ఆదరించాలని సీ.పీ.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 61 వ వార్డు మాజి కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ పిలుపునిచ్చారు. జీ.వీ.ఎం.సీ 61వ వార్డు చిన గంట్యాడ కూడలిలో ఏర్పాటైన లక్కీ ఫ్యాన్సీ స్టోర్ ను స్టాలిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులను ప్రజలంతా ఆదరించాలని ఆయన సూచించారు. బడా వ్యాపారుదారులను ప్రోత్సహిస్తే ధరలు నియంత్రణలో ఉండవని,మోసాలకు త్రోవ ఉంటుందని, నిరుద్యోగం పెరుగు తుందని సూచించారు. ప్రశ్నించే హక్కు కి భంగం కలుగుతుంది. వస్తువులు కొనుగోలులో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు.

లక్కీ ఫ్యాన్సీ స్టోర్ లో హ్యాండ్ బాగ్స్, గిఫ్టులు, చైల్డ్ ఐటెం, వన్ గ్రామ్ గోల్డ్ లాంటి ఎన్నో వస్తువులు లక్కీ ఫ్యాన్సీ స్టోర్ లో సరసమైన ధరలకు లభిస్తాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్కీ ఫ్యాన్సీ స్టోర్ యజమాని ఎం.భవాని, సీ.పీ.ఐ నాయకులు అప్పారి విష్ణు మూర్తి, జి.ఆనంద్, పి.దుర్గా రావు, వార్డు ప్రతినిధులు ఎస్.వీ.సుబ్బారావు, సాంబశివ రావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణదేవి అవతారం లో కన్యకాపరమేశ్వరి అమ్మవారు



విశాఖపట్నం : విశాఖపట్టణం వన్ టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో వున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడవరోజైన సోమవారం అమ్మవారు అన్నపూర్ణదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం లో తెల్లవారు జామున మూడు గంటలకు మూలవిరాట్ కు 108 రకాల ద్రవ్యములతో, వివిధ రకాల పండ్ల రసములతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన పిదప ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి అమ్మవారిని వివిధరకాల పుష్పముల తో సుందరంగా అన్నపూర్ణ దేవి రూపంలో సాక్షాత్తు పరమేశ్వరునికి భిక్షం వేస్తున్నట్లు అలంకరించి 108 స్వర్ణ పుష్పముల తో అర్చన గావించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో చండీపారాయణం, బాలా త్రిపురసుందరి జపం, దేవీభాగవతం ఆస్థాన అర్చక బృందం పఠిం చిన అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండ పంలో ఆలయ మహిళా విభాగం సభ్యులు లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఆలయంలో పూజాదికాలు యావత్తూ ప్రధానాచార్యులు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో జరిపించారు. కరోనా కారణంగా మహిళ లచే సామూహిక పూజలు నిర్వహిం చడం లేదని, పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు నమోదుచేసుకున్న సుమారు 350 భక్తుల పేరిట ఆలయంలో అర్చ కులు పూజలు నిర్వహించినట్లు ఆలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో ఉదయం మరియు సాయంత్రం హెూమం నిర్వహించారు.కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సామాజిక దూరం పాటిస్తూ దర్శనభాగ్యం కల్గించారు. మంగళవారం అమ్మవారు రాజరాజేశ్వరి దేవి రూపంలో దర్శనమిస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో
# పేదలకు కల్పిస్తున్న రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి



విశాఖపట్నం : భారతీయ జనతా యువమోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు కల్పి స్తున్న పది శాతం రిజర్వేషన్లు ఆంధ్ర రాష్ట్రంలో తక్షణమే అమలు చేయా లని కోరుతూ భారతీయ జనతా యువమోర్చా విశాఖ నగర శాఖ తరుపున జిల్లా కలెక్టర్ వారి కార్యా లయంలో మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో లో భారత్ జనతా యువమోర్చా నాయకులు కాళ్ల అశోక్ కుమార్, దిలీప్ సంపత్రావు, ప్రసాద్ రుద్రరాజు, నరేంద్ర, శ్రీధర్, సదరమ్ భాను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన
# బీసీ కులాల కార్పొరేషన్ ఏర్పాటు చరిత్రలో నిలిచిపోతుంది



గాజువాక: దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా 139 కులాలను 56 కార్పొరేషన్లు నియమించి సంక్షేమానికి బాటలు వేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ చరిత్రలో నిలిచి పోతారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బి సి కులాల వారిగా కార్పొరేషన్ల ప్రకటించిన సందర్భంగా బిసి రోడ్ లో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని బిసి రోడ్ లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా నికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే బీసీలకు పెద్ద పేట దక్కటం విశేషమన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఆయన ఆశయాలను కొనసాగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రాజశేఖరరెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగించడమే కాక మరిన్ని సంక్షేమ పథకాలను అవలంభిస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్య నిర్మూలిం చడంలో జగన్మోహన్ రెడ్డి ప్రతిభ చూపారని తెలిపారు. బీసీలకు ఇటు ప్రభుత్వ పరిపాలన అటు ప్రభుత్వ పథకాల పంపిణీలో పెద్ద ఎత్తున కనీ విని ఎరుగని రీతిలో ఇటువంటి నిర్ణయం తీసుకోవడంపై పలువురు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ప్రత్యేకించి 139 కులాలను 56 కార్పొరేషన్లుగా వర్గీకరించి ఒక నూతన నాయకత్వాన్ని తేవడానికి గాను ఆయా కులాలకు చెందిన వారిని చైర్మన్లగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక దన్యవాదములు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ పలు వార్డుల వైకాపా కార్పొరేటర్ అభ్యర్థులు, ఈగలపాటి యువశ్రీ,నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## అలల ఉధృతికి ఇళ్లులు కోతకు గురై
# నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోవాలి



అచ్యుతాపురం : తుపాన్ కారణంగా సముద్రపు అలల ఉదృతికి ఇళ్లులు కోతకు గురై నష్టపోయిన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి నాయకులు , ఎంఎల్సి పప్పల చలపతిరావు , టిడిపి నియోజకవర్గ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు అన్నారు . సోమవారం పప్పల, ప్రగడ టిడిపి నాయకులుతో కలిసి పూడిమడక గ్రామంలో అలల ఉదృతికి కోతకు గురై దెబ్బతిన్న ఇల్లులను పరిశీలించి జరిగిన నష్టాన్ని మత్స్యకారులను అడిగి తెలిసికున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రభుత్వం, అధికారులు మత్స్యకారులకు అండగా ఉండి ఆదుకోవాలన్నారు. పప్పల, ప్రగడ వెంట టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ రాజాన రమేష్ బాబు, మేరుగు బాపునాయుడు, పొన్నమల్ల కొండబాబు, మేరుగు వెంకటరావు, జనపరెడ్డి శ్రీనివాసరావు, జనపరెడ్డి నరసింగరావు, పీలా తులసీరామ్, కాండ్రేగుల సూర్యనారాయణ, మామిడి శివ అప్పారావు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బీడీసీఏ జాతీయ అధ్యక్షునిగా డా.బొడ్డేపల్లి రఘు

- క్రికెట్ కి మరింత ప్రోత్సాహం - రెండేళ్లలో తొమ్మిది దేశాలతో వరల్డ్ కప్
- ప్రతీ జిల్లాలోనూ శిక్షణా శిబిరాలు ఏర్పాటు



విశాఖపట్నం : బోర్డ్ ఆఫ్ డిసెబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షునిగా డా.బొడ్డేపల్లి రఘు ఎన్నికయ్యారు. నగరంలోని ఒక హెూటల్ లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెబుల్డ్ క్రికెట్ ను మరింతగా ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రెండేళ్లలో తొమ్మిది దేశాలతో వరల్డ్ కప్ నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే ఆరు దేశాలు సమ్మతి తెలియజేసాయన్నారు.ఈ క్రికెట్ లో మరింతమంది క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ప్రతీ జిల్లాలో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీస్తామని చెప్పారు. టెక్నాలజీ ని క్రీడాకారులకు చేరువ చేస్తామన్నారు. "క్రిక్ దోస్త్" అనే సంస్థ తో ఇందుకు సంబంధించి ఎంవోయూ కుదుర్చుకొన్నామన్నారు.ఇదే సమయంలో అధీకృత గుర్తింపు కలిగిన స్పోర్ట్స్ బాడీ లతో తమ సంఘానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కోసం కృషి చేస్తానని చెప్పారు. 2008 లో ప్రారంభమైన ఈ అసోసియేషన్ ను మరింతగా ప్రజలకు చేరువ చేస్తామని తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో తమ క్రికెట్ అసోసియేషన్ బలంగా ఉందని, ఒక్క ఈశాన్య రాష్ట్రాలలో కొద్దిగా బలహీనంగా ఉందని ఆ రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డిసెబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కె. రామిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్.రామ సుబ్బారావు, లక్ష్మణ్ వేమన, జాయింట్ సెక్రటరీ రవి బంజారా, కోశాధికారి రాకేష్ కుమార్, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఉషశ్రీ, డాక్టర్ శీతల్, జయ నాయుడు, వినీత్ జోర్డాన్ అన్ని రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన లోగో, వెబ్సైట్ ను ఆవిష్కరించారు.

# ఈనెల 23న బహిరంగ వేలం

విశాఖపట్నం : మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ, జోన్-3, ఈ దిగువ తెలిపిన మార్కెట్లకు మరియు వివిధ వాణిజ్య సముదాయము నందుగల షాప్ రూములకు ఈనెల 23 ఉదయం 11 గంటల నుండి జోన్-3 కార్యాలయ ములోని 4వ అంతస్థు లోని మీటింగు హాలు నందు ఉదయము బహిరంగ వేలం నిర్వహించబడునని తెలియ జేయుడమైనది. ఆశక్తి ఉన్న వారు బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరదమినదని మూడవ జోనల్ కమిషనర్ తెలిపారు. పూర్తి వివరముల గూర్చి కార్యాలయపు పని వేళలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించవలసినదిగా కోరడమైనది.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. SANDT_TENDER-CAMC_UFSBI

పని పేరు: వాల్తేరు డివిజన్‌లో అమర్చబడియున్న మెసర్స్ డెల్టాన్ తయారీ UFSBI సిస్టమ్స్ మూడు సంవత్సరాల కాలంపాటు సమగ్ర వార్షిక నిర్వహణ కాంట్రాక్టు.

ప్రకటిత విలువ: ₹ 50,08,080/-, బయానా: ₹ 1,00,200/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పూర్తి చేయు కాలం: 36 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 29.10.2020. టెండరు ముగింపు తేదీ & సమయం: 12.11.2020న 1500 గంటలు

మాన్యువల్ ఆఫర్లు ఈ టెండరుకు అనుమతించబడవు. మరియు ఏవైనా అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు మా వెబ్‌సైట్: http://www.ireps.gov.in నందు లభిస్తాయి.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-305/L/20-21

# అద్దెకు లారీ తీసుకుని ఉడాయించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు






కంచరపాలెం : అద్దెకని లారీని తీసుకుని ఉడాయించిన పాత నేరస్తుడుని క్రైం పోలీసులు అదుపులోకి తీసుకొని లారీని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను క్రైం డి సి పి వి సురేష్ బాబు వెల్లడించారు. ఈ నెల 17న విజయవాడ, కృష్ణా జిల్లాలోని పడమటిలంక గ్రామానికి చెందిన జె అంజిబాబు, తన 10 టైర్స్ లారీతో గాజువాక చేరుకొని లారీని అన్లోడ్ చేయించి అక్కడినుండి సమీపంలోగల జయలక్ష్మి ట్రాన్స్పోర్ట్ వద్దకు వెళ్ళాడు. లోడింగ్ బేరం ఏదైనా ఉంటే చెప్పమని అంజిబాబు జయలక్ష్మి ట్రాన్స్పోర్ట్ వారికి చెబుతుండగా, కృష్ణా జిల్లా కొత్తపల్లి ప్రాంతానికి చెందిన కే అనిల్ కుమార్ అతనిని పరిచయం చేసుకున్నాడు. పౌల్ట్రీ ఫీడ్ లోడింగ్ తో వెళ్తున్న తన లారీ రిపేర్ వచ్చి ఆనందపురం వద్ద ఆగిపోయిందని, మీ లారీ అద్దెకు ఇస్తే లోడు తీసుకెళ్తానని అనిల్ కుమార్, అంజిబాబును నమ్మించాడు. దీంతో వీరిద్దరూ అదేరోజు మధ్యాహ్నం ఆనందపురం వద్దకు చేరుకొని భోజనం చేశారు. అనంతరం లేబర్ ను తీసుకొని వస్తానని అంజిబాబుకు చెప్పి తాళాలు తీసుకుని అనిల్ కుమార్ టెన్ టైర్స్ లారీతో ఉడాయించాడు. లారీని తీసుకుని అనిల్ కుమార్ పారిపోయినట్లు గుర్తించిన అంజిబాబు వెంటనే అక్కడి క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన క్రైం పోలీసులు సీసీ కెమెరాల ద్వారా లారీ శ్రీకాకుళం వైపు వెళ్లినట్లు గుర్తించి చుట్టుపక్కల ప్రాంతాల పోలీసు చెక్ పోస్టులను అప్రమత్తం చేశారు. దీంతో ఇచ్ఛాపురం వద్ద అనిల్ కుమార్ తస్కరించిన లారీతో పోలీసులకు చిక్కాడు. లారీ విలువ సుమారు 20 లక్షల మేరకు ఉంటుందని, నిందితుడు అనిల్ కుమార్ గతంలో కూడా లారీలను చోరీ చేసేవాడని, ఇతనిపై నూజివీడు, హైదరాబాద్ లలో కేసులు ఉన్నట్లు డి సి పి సురేష్ బాబు తెలిపారు. కేసు దర్యాప్తులో చురుగ్గా పని చేసిన క్రైం ఏ సి పి సి హెచ్ పెంటారావు, సి ఐ సూరి నాయుడు, భీమిలి క్రైం ఎస్ ఐ మధుసూదన్ రావులను ఈ సందర్భంగా డీసీపీ అభినందించారు. ఈ సమావేశంలో ఏ డి సి పి వేణుగోపాల్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## ‘భాగ్యలక్ష్మి’కి ‘విద్యాభూషణ్’

# రాష్ట్ర స్థాయి అవార్డు




గాజువాక: జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మికి అరుదైన గౌరవం దక్కింది. మాజీ రాష్ట్ర పతి, భారత రత్న అబ్దుల్ కలాం జయంతి సంధర్బంగా అబ్దుల్ కలాం మెమోరియల్ ఆర్గనైజేషన్ అనే స్వఛ్చందసంస్థ “విధ్యా భూషణ్” అనే రాష్ట్ర స్థాయి అవార్డును భాగ్యలక్ష్మికి బహూకరించారు. విద్యా, యువజన, సామాజికి, సేవా రంగాలలో ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆమెకు ఈ అవార్డును బహూకరిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు సురేష్‌కుమార్, కృష్ణమూర్తిలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విజయభాను ప్రతినిధితో భాగ్యలక్ష్మి మట్లాడుతూ ఈ అవార్డు ప్రకటన పట్ల కృతజ్ఞతలను తెలిపారు. ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ అవార్డురాకతో మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. స్వఛ్చంద సంస్థలు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు సెయింట్ కళాశాల యాజమాన్యం. సిబ్బంది, సామాజిక కార్యకర్తలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, మీడియా ప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# ఆసెట్ పరీక్షా ఫలితాలు విడుదల

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్, సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆఈట్ పరీక్షల ఫలితాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం విడుదల చేశారు. పరీక్షలు జరిగిన మూడు రోజుల్లో ఫలితాలు సిద్ధం చేయడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడికి సమర్ధవంతంగా కృషిచేసిన ప్రవేశాల సంచాలకుల కార్యాలయం అధికారులను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు, అసోసియేట్ డైరెక్టర్లు ఆచార్య ఎస్.బి పడాల్, డాక్టర్ సి.వి నాయుడు, సెట్ సభ్యులు డి.బి.వెంకటాద్రి, డాక్టర్ ఎస్.పాల్ డగ్లస్, డాక్టర్ పి.వి లక్ష్మీ నారాయణ, డాక్టర్ ఎన్.సాలమన్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు. ఆసెట్ ప్రవేశ పరీక్షకు 17568 మంది దరఖాస్తు చేయగా, 14732 మంది హాజరయ్యారు. ఆఈట్ పరీక్షకు 1909 మంది దరఖాస్తు చేయగా 1259 మంది హాజరయ్యారన్నారు. కెమికల్ సైన్స్ విభాగంలో 93 మార్కులతో కోనాల అర్షిత భవ్య ఆసెట్‌లో టాపర్‌గా నిలచారు. ఆఈట్‌లో 80 మార్కులతో కె.శ్రీ క్రిష్ణ వెంకట సుబ్బారావు ప్రథములుగా నిలచారన్నారు. పరీక్షల ఫలితాలు ఏయూ ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్ www.audoa.in లో పొందుపరిచారు.

ఫలితాలు విడుదల అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ త్వరలో కౌన్సెలింగ్ తేదీలను ఖరారు చేసి వెల్లడిస్తామన్నారు. డిగ్రీ పరీక్షల ఫలితాలు సైతం రికార్డు సమయంలో కేవలం 20 రోజుల్లో అందించే దిశగా అధికారులు పనిచేస్తున్నారన్నారు.

# మాకు త్రాగునీరు కల్పించండి

## కాటుమానువలస గ్రామ ప్రజలు


త్రాగునీరు కల్పించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్న కాకుమాను వలస గ్రామస్తులు

అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ కాటుమాను వలస గ్రామంలో 2019 సోలార్ ద్వారా వీధి కొలాయిలు వేయడం జరి గింది. బిల్లులు అవలేదని కాంట్రాక్టర్ పనులు మధ్య లోనే ఆపేసారు గ్రామస్తులు ఊర్లో ఉన్న రెండు బోర్లు మంచినీరు ను వాడే వారు అయితే ఇప్పుడు ఉన్న రెండు బోర్లు కూడా పనిచేయక పోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నామని గ్రామస్తులు తెలిపారు. గత కొద్ది రోజు లుగా కురుస్తున్న వర్షాలకు గోస్తనీ నది నుంచి వచ్చే బురద నీరు తాగుతున్నామని అయితే ఈ నీరు తాగడం వల్ల మలేరియా టైఫాయిడ్ అనేక వ్యాధులు వస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సోకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పలువురికి ఆదర్శంగా చిన్నారి ‘గగన్’ జన్మదిన వేడుకలు

## - ప్రేమ సమాజం వృద్ధులకు పండ్లు రొట్టె పంపిణీ


గజపతినగరం అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద చిన్నారి గగన్ తో కలిసి పూజలు చేస్తున్న జగన్, పరిమల దంపతులు

చోడవరం : మండలంలోని అంబేరుపురం గ్రామానికి చెందిన ఉత్తరాంధ్ర చర్చ వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ ప్రధాన అనుచరుడు తనకల జగన్, పరిమళ దంపతుల కుమారుడు గగన్ రెండవ జన్మదిన వేడుకలు సోమవారం నిరాడంబరంగా జరిగాయి. గగన్ పుట్టిన నాటి నుండి ఏ సందర్భం వచ్చినా స్థానిక పుణ్యక్షేత్రాల్లో పూజలు జరిపించడం తో పాటు, తనకు తోచిన రీతిగా పేదలకు సాయం అందించడం, చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజం లోని వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ తదితర కార్యక్రమాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. సోమవారం గగన్ పుట్టినరోజు సందర్భంగా చోడవరం స్వయంభూ విగ్నేశ్వర ఆలయం, గజపతినగరం అభయాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చోడవరం ప్రేమ సమాజం లోని వృద్ధులకు పండ్ల రొట్టెలు పంపిణీ, మాధవ సేవ కార్యక్రమం నిర్వహించారు. ప్రేమ సమాజం నిర్వాహకులు రాజు, స్థానిక ప్రముఖ న్యాయవాది కాంద్రేగుల డేవిడ్ తదితరులు జగన్, పరిమళ దంపతులను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలు పుట్టినరోజు వేడుకల్లో ఆడంబరాలకు పోకుండా ఇలా సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు తనకల కోటి దేవుళ్ళు, తనకల తాతం నాయుడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ చైర్మన్‌ల నియామకంపై

# హర్షం వ్యక్తం చేస్తున్న మైనారిటీలు



కంచరపాలెం : ఇటివలే చేపట్టిన బీసీ కార్పొరేషన్ చైర్మన్ ల నియామకాన్ని స్వాగతిస్తూ జీవీఎంసీ 53వ వార్డు మైనారిటీ వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి బర్కత్ అలీ సోమవారం వార్డు పార్టీ కార్యా లయం ఆవరణలో ముఖ్య మంత్రి వై .ఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. కార్యక్రమంలో బాబ్జీ, రామలక్ష్మి, ఝాన్సి, వల్లి, సత్య, లక్ష్మి, సుజాత, జయ, విశాఖ ఉత్తర నియోజకవర్గం సోషల్ మీడియా ఇంఛార్జి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్ట్ కు

# ఎయిర్ కూలర్ అందజేత



భీమునిపట్నం : తగరపువలసకు చెందిన మెకానిక్ శ్రీను (తిప్పాన శ్రీను) కుమారుడు తిప్పాన రామ శశికుమార్ మొదటి జీతం రూ.13,000 తో మన కుటుం బం చారిటబుల్ ట్రస్ట్ బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు ఎయిర్ కూలర్ అందజేసినందుకు వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్య వాదాలు తెలుపుతున్నట్లు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

అంతే కాకుండా భీమిలి నియోజక వర్గం ప్రజలు పెళ్లి రోజు, పుట్టిన రోజు జ్ఞాపకార్థంలకు మన చారిటబుల్ ట్రస్ట్ బాలల సంరక్షణ కేంద్రం పిల్లల మధ్య చేసుకోవాలనీ అను కుంటే 8500264289 నెంబర్ ను సంప్రదించాలనీ ఆయన కోరారు.

# నాగవంశం వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గా అప్పలకొండ నియామకం పై హర్షం




భీమునిపట్నం :ఏ.పి నాగవంశం వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బొడ్డు అప్పలనాయుడు భార్య బొడ్డు అప్పలకొండమ్మ ను నియమిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడిన సందర్భంగా భీమిలి చిన్న బజార్ కూడలి లో నాగవంశం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా సి.ఎం కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బొడ్డు అప్పలకొండమ్మ కు అభినందనలు తెలియజేసి బాణా సంచా కాల్చి, మానవహారం గా ఏర్పడి జై నాగవంశం , జై జై నాగవంశం అని నినాదానాలు చేశారు.

ఈ కార్యక్రమంలో....

ఉత్తరాంధ్ర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంటుభుక్త రామానాయుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి రాంభక్త కన్నారావు, మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిలకా నర్సింగ రావు, విశాఖ జిల్లా నాగవంశం సంక్షేమ సంఘం కోశాధికారి అప్పికొండ అప్పలనాయుడు, ఉత్తరాంధ్ర నాగవంశం సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి లచ్చుబుగత గణపతి, తగరపు వలస నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంకురుభుక్త వెంకట రావు, నాగవంశం నాయకులు కనకల అప్పలనాయుడు, గాడు శంకర్, అప్పికొండ ఆది నారాయణ, కనకల సన్యాసి నాయుడు, గాడు మురళి, ఎన్నింటి శ్రీనివాస రావు, బోని సంజీవ రావు, డొకర సత్తిబాబు, జరజాపు గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి మల్లాడి



యానాం : యానాం నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీటమునిగిన ముంపు ప్రాంతాలను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సోమవారం పరిశీలించారు. యానాం భీమ్ నగర్ కు ఆనుకుని ఉన్న పెద్దిరెడ్డి గార్డెన్స్ ను ఆయన పరిశీలించి అక్కడికక్కడే అధికారులకు సమస్యలు పరిష్కారం కోసం చేపట్టవలసిన చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కాలనీలో అధ్వానంగా ఉన్న రహదారులు, విద్యుత్ స్తంభాలు, మంచినీటి పైప్ లైన్ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంత్రి మల్లాడి కి విజ్ఞప్తి చేశారు.ఆయా సమస్యలపై వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అదేవిధంగా సావిత్రి నగర్ తదితర ప్రాంతాలలో ముంపునకు గురైన కాలనీలను పరిశీలించారు.

# గాజువాక నడుపూరులో దారుణం

**-మహిళ పై కత్తితో దాడి...**

**- మెడలో బంగారు గొలుసును దొంగిలించిన దుండగుడు**



గాజువాక : సిగరెట్టు కొనేందుకు వచ్చి కత్తితో దాడి చేసి మెడలో చైన్ తెంపుకుని పారిపోయిన సంఘటన గాజువాక పోలీస్టేషన్ పరిధి 76వ వార్డు పెదగంట్యాడ మండలం నడుపూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... నడుపూరు ప్రాంతానికి చెందిన సత్య గీత కిరాణా షాపు నిర్వహిస్తుంది. ఉదయము 5:30 గంటలకు షాప్ తెరిచింది. సుమారు 6 గంటల ప్రాంతంలో ఓ యువకుడు వచ్చి సిగరెట్టు అడిగాడు. సిగరెట్లు ఇచ్చే లోగా షాప్ లోపలకి వచ్చాడు.

షాప్ యజమాని సత్య గీత ఎదురు తిరిగే సరికి ఆ యువకుడు తన జేబులో ఉన్న చాకు తీసి చేతిపై గాయ పరిచి సత్య గీత మెడలో ఉన్న నల్ల పూసలు బంగారు తాడును తెంపుకుని అక్కడనుండి పరారయ్యాడు. ఈ పెనుగు లాటలో సత్య గీత కు చేతిపై, గెడ్డం భాగంలో గాయాలయ్యాయి. దీంతో భాదితులు గాజువాక పోలీస్ లకు పిర్యాదు చేశారు. గాజువాక క్రైమ్ సి ఐ సూర్య నారాయణ సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన స్థలాన్ని పరిశీలించి భాది తురాలు వద్దనుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వం

# బీసీలకు పెద్ద పీట వేసింది






మధురవాడ : బలహీన వర్గాలకు సమున్నత గౌరవం కల్పిస్తూ డిక్లరేషన్‌లో ప్రకటించిన ప్రకారం బీసీల అభివృద్ధి కోసం 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం వాటికి పాలక మండళ్లను నియమించిన సంగతి తెలిసిందే.అందులో నగరాల కార్పొరేషన్ చైర్-పర్సన్ గా పిళ్ళా సుజాత ను నియమించి నందుకు గాను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ ఆదేశాలమేరకు భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచర్జ్ ముత్తంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కొమ్మాది త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కొమ్మాది కూడలిలో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వైసిపి అధికారంలో బీసీలకు సముచిత స్థానం కల్పించి, వారిని భాగస్వాముల్ని చేసిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ బీసీల సంక్షేమం దిశగా వడివడిగా చర్యలు చేపట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్,ఇ.ఎన్.ఎస్ చంద్రరావు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు,6,7 వార్డుల అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాస్ రావు, వంకాయల మారుతీ ప్రసాద్, అల్లాడ లింగేశ్వరరావు,ఎం. జగదీశ్వరరావు, పోతిన శివ, పిల్లా రమణ, కురిటి లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## శారదాదేవి అవతారంలో

# రత్నగిరి వన దుర్గమ్మ కనకదుర్గమ్మ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వన దుర్గమ్మ.కనకదుర్గమ్మ అమ్మవార్లు దసరా ఉత్సవాల సందర్భంగా మూడవ రోజైన సోమవారం ఆలయ అర్చకులు అమ్మవార్లను శ్రీ శారదాదేవి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

సత్యదేవుని సన్నిధిలో వేద పండితులు,అర్చకులు,వ్రత పురోహితులు ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ, దుర్గా సహస్రనామాలు, అర్చన లతో పాటు నవగ్రహ పూజలు చేశారు.గ్రామస్తులు, జిల్లా లోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులను భౌతిక దూరం పాటిస్తూ అమ్మవారి దర్శనం చేసుకునేలా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

# వ్యాపారాభివృద్ధిని ప్రోత్సహించాలి

- మాజీ మంత్రి సి హెచ్. అయ్యన్న పాత్రుడు

- విశాఖలో రామానాయుడు జ్యూయలర్స్ ప్రారంభం



దేవరాపల్లి : నగరంలో వ్యాపారం అభివృద్ధి చెందేలా స్థానిక వ్యాపారులు ఇక్కడ ప్రజలు ప్రోత్సాహం అందించాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఆదివారం ఆర్టీసీ కాంప్లెక్స్ వెళ్ళే రోడ్ లో రామానాయుడు జూనియర్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ బంగారం, వెండి ఆభరణాల పై అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నగరంలో జ్యూయలర్స్ దుకాణం ప్రారంభించడం చాలా ఆనంద దాయకం ఈ విశాలమైన ప్రాంగణంలో అందరికీ నచ్చే రీతిలో వివిధ రకాల మోడల్స్ లో బంగారం వెండి వస్తువులు కొనుగోలుదారులకు ఆకట్టుకుంటున్నాయి అన్నారు.ఎక్కడి నుండో వచ్చి విశాఖ ఆదాయాన్ని వేరొక ప్రాంతానికి తీసుకు పోవడం కంటే మన ఆదాయాన్ని మనమే వృద్ధి చేసుకునే విధంగా స్థానికులు ప్రోత్సాహం అందించడం మన బాధ్యత అన్నారు ఈ వ్యాపార అభివృద్ధి దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమస్త యజమాని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ, అన్ని వర్గాల వారికి అనేక రకాల ఆభరణాలతో పాటు శుభకార్యాలకు అవసరమైన వెండి బంగారం వస్తువులను అందుబాటులో ఉంచామని, విశాఖ ప్రజలు తనను ఆదరించాలని కోరారు.

# భీమిలి జోన్ మూడవవార్డ్ లో సమస్యలపై వినతిపత్రం



భీమునిపట్నం : జీ వి ఎం సి భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న పలు సమస్యలపై భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు జోనల్ కమీషనర్ తరపున ఆఫీస్ సూపరెంటెండెంట్ శ్రీనివాస మూర్తి కి వినతిపత్రం అందజేశారు అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ విశాఖపట్నం నగరపాలక సంస్థలో కొన్ని పంచాయితీలు విలీనం అయిన తరువాత మౌలిక సదుపాయాల లేమితో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందులో భీమిలి జోన్ 3వ వార్డులో విలీనం అయిన నేరళ్లవలస కోలనీ ఒకటని అన్నారు. నేరళ్లవలస కోలనీలో రోడ్డులు - కాలువలు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరెంటు సదుపాయం కూడా కొరతగా ఉండటం, మంచినీటి ఎద్దడి మరియు పారిశుధ్యం అరకొరగా ఉండటం అక్కడ స్థానికులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. భీమిలి జోన్ లో కొన్ని పంచాయతీలను విలీనం చేసిన తరువాత పారిశుధ్యం సమస్య ఎక్కువయిందని చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేవిధంగా కరెంటు సమస్య కూడా ఎక్కువగా ఉందని, కొన్ని కరెంటు స్తంభాలు వేయవలసిన అవసరం ఉందని, కరెంటు స్తంభాలు ఉన్నా లైట్లు లేని పరిస్థితి ఉందని ఈ జోనల్ కమీషనర్ కి ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ టిడిపి నాయకులు న్ నాగ రాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, అప్పికొండ నూకరాజు, కంచెర్ల కామేష్, రాజగిరి రమణ, జలగడుగుల మురళి, కె.ఎస్.ఆర్.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్టు సెక్రటరీ గా వేణుగోపాల్

**గత సెక్రటరీ హరిచంద్రన్‌కి బదిలీ**

**పాత, కొత్త సెక్రటరీలకు ఘనంగా సత్కారం**



విశాఖపట్నం : విశాఖపట్నం పోర్టు సెక్రటరీగా టీ వేణుగోపాల్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సెక్రటరీగా సేవలు అందించిన సి. హరిచంద్రన్ తాజాగా కాండ్లా పోర్టుకు బదిలీ అయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్ ను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి పోర్టు మాజీ సలహాదారు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో పలు అసోసియేషన్‌ల నేతలు ఘనంగా సత్కరించారు. గత సెక్రటరీ హరిచంద్రన్‌కు అందరు ఘనంగా వీడ్కోలు పలికారు. అందరి సహకారంతో పోర్టు అభివృద్ధికి తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో పోర్టు ఛైర్మన్ కె రామోహ్మన్ రావు ఆధ్వర్యంలో పోర్టు మరింతగా పురోగతి సాధిస్తుందని వీరు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు క్యాజువల్ కార్మికుల సంఘం ప్రతినిధులు వర్మ, గోపీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇచ్చి రైతన్నలను ఆదుకోవాలి

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సియ్యారి దొన్నుదొర



అనంతగిరి : తుఫాను, భారీ వర్షాలకు కారణంగా దెబ్బతిన్న పంటలను నష్ట పరిహారం చెల్లించాలని అలాగే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను, పాడయి పోయిన కల్వర్టు లను తక్షణమే మరమ్మతులు చెయ్యాలని, పంటలు పోయిన రైతు సోదరులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ తో తెలుగు దేశం పార్టీ అనంతగిరి మండల కమిటీ సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు తదుపరి , ర్యాలీ గా వెళ్లి మండల తహసీల్దార్ వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చినతరువాత ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఉల్లి కొందామంటే కల్లనీల్లు వస్తు న్నాయని, గిరిజనులకు పేదప్రజలకు ఈప్రభుత్వం వలన ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో బి.లక్ష్మి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కె అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు బుజ్జిబాబుగారు, కార్య దర్శి టి ఆనంద్ రావు , మాజీ ఎంపీపీ శోభ వీరభద్రరాజు మండల పార్టీ మాజీ అధ్యక్షులు జన్ని అప్పారావు ఎమ్ జోగులు టోకురు మాజీ సర్పంచ్ సార దొన్ను మండల మాజీ కార్యదర్శి ఎస్ దొన్ను మాజీ ఎంపీటిసిలు సర్పంచ్ లు తాజా ఎంపిటిసి సభ్యులు అనంతగిరి మండల నలుమూలల నుంచి వచ్చిన తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్లపై చెట్లు పడటంతో

# విద్యుత్‌కు అంతరాయం

నాతవరం : అటవీ ప్రాంతంలో విద్యుత్ లైన్లపై తరచూ చెట్లు పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. మండలంలో చినగొలుగొండపేట, గన్నవరం మెట్ట, నాతవరం విద్యుత్ సబ్ స్టేషన్ల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. తాండవ జంక్షన్ నుంచి గాంధీనగరం, గుమ్మడుగొండ నుంచి సరుగుడు 16 శివారు గ్రామాలకు, వెదురుపల్లి నుంచి మాదంపూడి, పొట్టిపాలెం, తాండవ నుంచి జాలారిపేట గ్రామాలకు అటవీ ప్రాంతం మీదుగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. వీటికి ఇరువైపులా దట్టమైన చెట్లు ఉండటంతో గాలివీసినా, వర్షం పడినా లైన్లపై కూలి పోతున్నాయి. బెన్నవరం, ములగపూడి, కొత్తఎల్లవరం, బాపన్నపేట, డి.యర్రవరం, మర్రిపాలెం, గాంధీనగరం, వెంకయ్యపాలెం, చమ్మచింత ప్రాంతాల్లోను ఇదే సమస్య తరచూ వేధిస్తోంది. దీనిపై విద్యుత్‌శాఖ అధికారులను వివరణ కోరగా విద్యుత్ లైన్లకు పక్కన ఉన్న చెట్లను తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. దీనికి రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# అంగన్వాడీ ఉద్యోగాలకు నోటిఫికేషన్

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు ఉద్యోగ అవకాశాలు నోటిఫికేషన్ జారీ చేయబడిందని ఐసిడిఎస్ సిడిపిఒ గౌతమి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొయ్యూరు మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్లు 3, హెల్పర్లు 5, అంగన్వాడీ మినీ వర్కర్లు 4 పోస్టులపై అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు స్థానికంగా నివాసం కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలన్నారు.

ఆసక్తిగల అభ్యర్థులు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. గదబపాలెం, అంకంపాలెం, అన్నవరం అంగన్వాడీ టీచర్, టెంకపనుకులు, రామ్‌నగర్, బుగ్గిరాయి, గుమ్మాలపాలెం మినీ వర్కర్లు, రాజుపేట, రత్నంపేట, అన్నవరం, లుబ్బర్తి, బంగారంపేట హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.



*విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ని అసిల్ మెట్ట, అశోక్ నగర్ , కాంప్లెక్స్ దరి, ఎమ్మెల్యే కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛములు శాలువాతో ఘనంగా సన్మానించిన 32 వార్డ్ ప్రెసిడెంట్ మూలే రామిరెడ్డి & కుమారుడు, 39వార్డ్ మైనారిటీ నాయకులు యాసిన్, 37వార్డ్ నాయకులు పూడి మధు, రాంబాబు, స్వప్న & నాయకులు ( పూర్ణా థియేటర్ లో గుజ్జం పందేలు నిలుపుదల కోసం దరఖాస్తు సమర్పించారు), 33వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి పచ్చిరాపల్లి లక్ష్మీ రాము, పి.వి.ఎన్. రెడ్డి, వార్డ్ నాయకులు, కింగ్ జార్జ్ హాస్పిటల్ టి.యూ.సి నాయకులు నీలాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.*



*విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 14 వార్డ్ అధ్యక్షులు తో సమావేశమై వార్డ్ లో సమస్యలపై సమీక్షా సమావేశాన్ని అసిల్ మెట్ట, అశోకనగర్, ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.*

# విద్యుత్ ఉద్యోగులు నిరసన



నిరసన తెలియజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

కొయ్యూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లు 2020ని వెనక్కి తీసుకోవాలని విద్యుత్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం కాకరపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వరాదని, ఒప్పంద కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు.

## నాటుసారా విక్రయిస్తున్న

# నలుగురు అరెస్టు



సారాతో పట్టుబడిన వ్యక్తులు

కొయ్యూరు : మండలంలోని చింతలపూడి పంచాయతీ గింజర్తి గ్రామ శివారులలో నాటుసారా విక్రయాలు చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి గింజర్తి గ్రామానికి చెందిన పోలోజు సత్తిబాబు, మేడా కృష్ణ, రాములు, రాంబాబు అనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి దగ్గర నుంచి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజల జీవితాలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా శిథిలం చేస్తున్న నాటుసారా మహమ్మారి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. నాటుసారా తయారీ క్రయ విక్రయాలు చేపడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## స్కిల్ ఐఓ యాప్

# ఆవిష్కరణ

## విద్యార్థులకు సమర్థ సేవలు అందించాలి

ఆంధ్రాయూనివర్శిటీ : పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే విధంగా స్కిల్ ఐఓ యాప్‌ను తీర్చిదిద్దడం హర్షణీయమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఆయన యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో పోటీ పరీక్షలకు సమాయత్తం అయ్యే విధంగా యాప్ రూపకల్పన చేయడం మంచి పరిణామమన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం ఎక్కడనుంచయినా సులభంగా ఈ యాప్‌ను వినియోగించవచ్చునన్నారు.

విద్యార్థి నిరంతరం తన ప్రతిభను మెరుగు పరచుకోవడానికి, పోటీ తత్వానికి అనుగుణంగా తన నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి ఈ యాప్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. బ్రైన్ ఓ విజన్ సంస్థ సిఓఈ గణేష్ నాగ్ దొడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమర్థ సేవలు అందించే ఉద్దేశంతో ఈ యాప్‌ను తమ సంస్థ రూపకల్పన చేసిందన్నారు. యాప్‌ను 9 భాషల్లో 40వేలకుపైగా టెస్ట్‌లు అందు బాటులో ఉంచామన్నారు. ఈ యాప్ సహాయంతో విద్యార్థులు నిత్యం తమ ప్రతిభను, ప్రగతిని మెరుగు పరచుకోవడం సాధ్యపడుతుందన్నారు.

# దాడికి పాల్పడ్డ వ్యక్తికి రిమాండ్



కంచరపాలెం : ఎన్ఏడీ కూడలి వద్ద ఒక వ్యక్తిపై రాడ్డు తో దాడికి పాల్పడ్డ వ్యక్తి ని ఎయిర్ పోర్టు జోన్ పోలీసు లు సోమవారం రిమాండు కు తరలించారు. ఘటనకు సంబందించి ఎయిర్ పోర్టు జోన్ పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. గోపాలపట్నం ప్రశాంతి నగర్ ప్రాంతానికి చెందిన మొల్లి సూరిబాబు ( 50 ) ఎన్ .ఏడీ కూడలి వద్ద ప్లేవర్ బిర్జ్ వద్ద గార్డు గా విదులు నిర్వహిస్తున్నాడు. సూరిబాబు స్థానికంగా కాయగూరల వ్యాపారం నిర్వహిస్తున్న చిన్నమ్మలు (45) అనే మహిళతో గత ఏడు సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు .ఆదివారం రాత్రి సుమారు 9 .30 గంటల సమయంలో మద్య ప్లేవర్ బిర్జ్ వద్ద వన్ టౌన్ ప్రాంతానికి చెందిన లోకేశ్ ( 45 ) చిన్నమ్మలుతో సన్నిహితంగా ఉండటం చూసిన సూరిబాబు లోకేశ్ పై దాడికి దిగి ఇనుప రాడ్డు తో తలపై మోదాడు దింతో లోకేశ్ తీవ్ర రక్త శ్రావణమై అపస్మారకం స్థితిలోకి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎయిర్ పోర్టు జోన్ సి.ఐ సి.హెచ్ ఉమాకాంత్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. ఘటనలో గాయపడ్డ లోకేశ్ ను చికిత్స నిమిత్తం కేజి .హెచ్ కు తరిలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సూరిబాబు ను రిమాండ్ కు తరలించి దర్యాప్తు చేపట్టారు. అయితే ఘటనలో గాయపడ్డ లోకేశ్ పరిస్థితి విషమంగా ఉందని అతడి సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి వుందని పోలీసులు వెల్లడించారు.

# 100 ఏళ్ళ కమ్యూనిస్టు ఏర్పాటు సందర్భంగా జెండా ఆవిష్కరణలు




పెద్దాపురం : కమ్యూనిస్టు పార్టీ ఏర్పాడి 100 ఏళ్ళు ( 1920 అక్టోబర్ 17 - 2020) అయిన సందర్బంగా దేశ వ్యాప్తంగా సిపిఎం అఖిలభారత కమిటీ జెండా ఆవిష్కరణలకు పిలుపునిచ్చింది. ఈ సందర్బంగా పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. రూరల్ శాఖ ఆధ్వర్యంలో దివిలి సెంటర్ లో రూరల్ శాఖ కార్యదర్శి కేదారి నాగు జెండా ఆవిష్కరణ చేసారు. పెద్దాపురం పట్టణం వరహాలయ్యపేటలో. దారపురెడ్డి కృష్ణ, నువ్వులగుంటవీధిలో కూనిరెడ్డి అప్పన్న, మెయిన్ రోడ్ వేములవారి సెంటర్ లలో గడిగట్ల సత్తిబాబు ఎర్రజెండాలు ఆవిష్కరణలు చేసారు. ఈ సందర్బంగా సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యోదమ కాలం నుండి కమ్యూనిస్టులు కష్టజీవుల పక్షాన నిలబడి పనిచేసిందని అన్నారు. రాజకీయ ఎజెండా మీదకు భూసంస్కరణలు ఎజెండా తీసుకువచ్చింది కమ్యూనిస్టులేనని అన్నారు. దోపిడీ పీడన లేని సమాజం ఏర్పాటుకు కృషి చేస్తుంది. కమ్యూనిస్టుపార్టీలే అని అన్నారు. సిపిఎం పరిపాలన చేసిన 3 రాష్ట్రాల్లో వేలాది ఎకరాల భూమి పంపిణి చేసిందని, ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి, సామాజికంగా అణచివేతను గురవ్వకుండా కృషి చేస్తుంది సిపిఎం అన్నారు. ఒక్క అవినీతి మచ్చలేకుండా కమ్యూనిస్టులు పరిపాలన చేసారని అన్నారు. జాతీయోద్యమంలో కనీస పాత్రలేని వారు నేడు దేశాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. అందుకే నాడు స్వాతంత్ర్యోద్యమంలో సాధించుకున్న ప్రభుత్వరంగ సంస్థలు అన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తున్నారని అన్నారు. మతోన్మాదంనుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరపురపు శ్రీనివాస్, డి.సత్యనారాయణ, కూనిరెడ్డి అరుణ, యాసలపు అనంతలక్ష్మి, నెక్కల నరసింహమూర్తి, ఆర్.వీర్రాజు, ఎమ్.రాంబాబు, వై.రమేష్, గరగపాటి పెంటయ్య, రొంగల సుబ్బలక్ష్మి, ఉమా, స్నేహ, నిహారిక, పూజితా, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండలం రామవరం వద్ద

# నారా లోకేశ్ పర్యటన



పెద్దాపురం : వరద ముంపునకు గురై కుప్పకూలిన భవనాన్ని పరిశీలించిన లోకేశ్ - ఎర్రవరంలో ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన నారా లోకేశ్. లోకేశ్ వెంట చినరాజప్ప, జ్యోతుల నవీన్, పావని, వరుపల రాజా తదితరులు ఉన్నారు.



**మన బీసీ కులాల ముద్దు బిడ్డని ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షునిగా సోమవారం కింజరాపు అచ్చెన్నాయుడుని నియమించినందుకు, మన జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇట్లు మీ తమ్ముడు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ గవర కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు జీవీఎంసీ 33 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి విల్లూరి తిరుమల దేవి మీకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.**

## వివేకానంద సంస్థకు రూ. 25 వేలు ఖరీదు చేసే బియ్యం బస్తాలు

## నిత్యావసర వస్తువులను అందజేసిన విటి కాలేజ్ పూర్వ విద్యార్థులు



విశాఖపట్నం : వి.టి. కాలేజ్ పూర్వ విద్యార్థుల మిత్రబృందం.. భారీ సేవా కార్యక్రమం చేపట్టింది.. విశాఖ, వన్టౌన్, వాడవీధిలో ఉన్న.. శ్రీ స్వామి వివేకానంద సంస్థకు భారీ సాయం అందించారు... రూ. 25 వేలు ఖరీదు చేసే బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు, ఆయిల్ డబ్బాలు అందజేశారు.. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు దాసరి కిషోర్ మిత్ర బృందంలోని.. 50 మందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి



అచ్యుతాపురం : 18 సంవత్సరాలు నిండిన యువతి , యువకులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని యలమంచిలి నియోజకవర్గ ఎలక్షన్ డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామి అన్నారు . సోమవారం మండల కార్యలయంలో మండలంలో గల బిఎల్ ఒ లకు స్పెషల్ సమ్మర్ రివిజన్ 2021 గాను ఓటు నమోదు తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 01 - 01 - 2021 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకొనేలా,ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీయర్ అసిస్టెంట్ అవతారమూర్తి , బి ఎల్ ఒ లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ వారాలు ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు



భీమునిపట్నం : శ్రీశ్రీ శ్రీమరిడిమాంబ వారాలు (పసుపు-కుంకుమ) మంగళవారం అనగా మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు తెలిపారు. ఈనెల లో నాగ వంశీయుల కులదేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి కరోనా నేపథ్యంలో ల పెద్దలు వారాలు నిర్వహించాలని. నిశ్చియిం చారనీ చెప్పారు. అమ్మ వారికి పసుపు-కుంకుమ ఇవ్వ దలచిన వారు అమ్మవారిని దర్శించు కొని తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా ఆయన కోరారు.

# వైష్ణవీదేవి అవతారంలో శ్రీ శారద స్వరూప రాజశ్యామల అమ్మవారు

## - విశాఖ శారదాపీఠంలో వేడుకగా శరన్నవరాత్రులు - అమ్మవారికి అభిషేకం, శ్రీచక్రానికి నవావరణ అర్చన





విశాఖపట్నం : విశాఖ శారదాపీఠంలో దసరా వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. శారద స్వరూప రాజశ్యామల అమ్మవారు సోమవారం వైష్ణవీ దేవి అవతారంలో భక్తులను అనుగ్రహించారు. శంఖు, చక్ర, గదా, సారంగములను చేతపట్టి గరుడ వాహనంపై ఆశీనులైన అమ్మవారి అవతారం భక్తులను ఆకట్టుకుంది. పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్లు శ్రీశారద స్వరూప రాజశ్యామల అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ప్రతిష్టించిన శ్రీచక్రానికి పంచామృతాలతో అభిషేకించారు. అభిషేక సమయంలో రాజశ్యామల అమ్మవారు నిజరూప దర్శనమిచ్చారు. అలాగే అమ్మవారి పాదాల చెంత ప్రతిష్టించిన శ్రీచక్రానికి పండితులు నవావరణ అర్చన చేపట్టారు. ఈ కార్యక్రమం నిర్విరామంగా ఏడు గంటల పాటు సాగింది. లోక కల్యాణార్థం విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన చండీయాగం మూడోరోజూ కొనసాగింది. అలాగే శ్రీమత్ దేవీ భాగవత పారాయణ మహాయజ్ఞాన్ని కూడా దసరా వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్నారు. పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి స్వహస్తాలతో శారదా స్వరూప రాజశ్యామల చంద్రమౌళీశ్వరులకు పీఠ పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవతామూర్తులకు ఇచ్చిన నక్షత్ర హారతి విశేషంగా ఆకట్టుకుంది. పేట పూజా సమయంలో వేద ధ్వని ప్రతిధ్వనించింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విజయనగరంకు చెందిన బీఐ నారాయణ అమ్మవారిని ఆరాధిస్తూ గాత్ర కచేరీ నిర్వహించారు. శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు మంగళవారం లలితా త్రిపుర సుందరి అవతారంలో భక్తులను అనుగ్రహిస్తారు.



చిన ముషిడివాడ శారదా పీఠం లో శ్రీ స్వరూపానంద స్వామి వారిని దర్శించుకున్న విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ కుటుంబసభ్యులు

# డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిషనర్ డా. జి. సృజన



విశాఖపట్నం : జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును కమిషనర్ డా. జి. సృజన టోల్ ఫ్రీ నం.1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో ఒకటవ జోనుకు 05, రెండవ జోనుకు 07, మూడవ జోనుకు 02, నాల్గవ జోనుకు 07, అయిదవ జోనుకు 05, ఆరవ జోనుకు 02 మొత్తము 28 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు వి. సన్యాసి రావు, అవ్వారి వెంకట రమణి, ఆశా జ్యోతి, ప్రధాన ఇంజినీరు వెంకటేశ్వరరావు, సి.సి.పి. విద్యుల్లత, సి.ఎం.ఓ.హెచ్. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, డి.సి(ఆర్) ఫణిరాం, జాయింట్ డైరెక్టర్(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఎ.&ఎ.ఓ. మల్లికాంబ, అసిస్టెంట్ డైరెక్టర్(ఉద్యాన శాఖ) ఎం. దామోదర రావు తదితరులు పాల్గొన్నారు.

# 'బాధితులందరికీ త్వరలోనే సాయం అందుతుంది'

## హోం మంత్రి మేకతోటి సుచరిత



తాడేపల్లి: వరద బాధితులందరికీ త్వరలోనే సాయం అందుతుందని హోం మంత్రి మేకతోటి సుచరిత హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారని, ఇప్పటికే ప్రాథమిక అంచనాలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. సోమవారమిక్కడ ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నట్లు తెలిపారు."సీఎం వైఎస్ జగన్ వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేశారు. నష్టపోయిన ప్రాంతాలన్నింటినీ పరిశీలించారు. భారీగా పంటలు నీటమునిగాయి. కొన్నిచోట్ల ఇళ్లు కూడా మునిగిపోయాయి. వరద నీరు తగ్గగానే ఆయా ప్రాంతాల్లో నష్టం అంచనా వేస్తాం"అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ. 4 వేల కోట్లకు పైగానే నష్టం జరిగినట్లు అంచనా వేసినట్లు తెలిపారు.

# రాజీవ్ స్మృతి భవన్ కూల్చేస్తే చూస్తూ ఊరుకోం

## - రాజీవ్ చివరి సమావేశంలో ఈ ప్రాంతంలో జరిగింది

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి



విశాఖపట్నం : భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ స్మృతి భవన్ కూల్చేసి సిహారియర్ యుద్ధ విమానం ప్రదర్శన పెట్టాలనుకోవడం రాజకీయ కక్ష సాధింపు అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి సోమవారం ఉదయం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజీవ్ గాంధీ మరణానికి ముందు విశాఖపట్నం సందర్శించినప్పుడు విశాఖపట్నం లో సమావేశం జరిగింది తర్వాత తమిళనాడు శ్రీపెరంబదూర్ లో జరిగిన బాంబు దాడిలో చనిపోవడం జరిగింది ఆయన ఆఖరి సారి సమావేశం జరిపిన ప్రాంతం విశాఖపట్నంలో ఆయనకు స్మృతిగా ఈ రాజీవ్ స్మృతి భవన్ కట్టడం జరిగింది అప్పటి నుంచి ఈ భవనంలో రాజీవ్ గాంధీ యొక్క జీవిత చరిత్ర చిత్ర ప్రదర్శన జరుగుతుంది . తర్వాత 2014లో వచ్చిన హుదూద్ తుఫాన్ కు భవనం దెబ్బతిన్నది దీన్ని అప్పటి రాజ్యసభ సభ్యులు టి.సుబ్బిరామిరెడ్డి ఎంపీ నిధులతో బాగు చేసి ఏర్పాటు చేయడమైనది. భారత దేశ రాజకీయ చరిత్రలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన రాజీవ్ గాంధీ లాంటి దేశ నాయకులు చరిత్రకు స్మృతిగా ఉన్న భవనం కూల్చడం దారుణమని అన్నారు. బీచ్ రోడ్లో లో సీరియర్ విమానం ప్రదర్శన ఏర్పాటు చేయడం మంచిదే కానీ రాజీవ్ గాంధీ స్మృతి భవనం కూల్చి కట్టాలి అనుకోవడం తప్పని కావాలంటే అదే బీచ్ రోడ్ లో వేరొకచోట విమాన ప్రదర్శన ఏర్పాటు చేయడం మంచిదని రాజీవ్ స్మృతి భవన్ కూల్చేస్తే కాంగ్రెస్ నాయకులు నిరసన దిగుతామని తక్షణమే జీవీఎంసీ ప్రభుత్వ అధికారులు భవనం కూల్చడం అనే నిర్ణయం మార్చుకోవాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి నాయకులు కార్యకర్తలు నిరసన దీక్షలు చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

# ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబరు 31 నాటికి పట్టాల పంపిణీ పూర్తి చేయాలి

## *ఆర్.ఓ.ఎఫ్.ఆర్. సమావేశంలో ఆదేశించిన జిల్లా కలెక్టర్ వినయ్ చంద్*



విశాఖపట్నం : ఈ నెల 31వ తేదీకల్లా పట్టాలు పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలక్టరు అదికారులను ఆదేశించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. సంబంధించి పట్టాలు, పాసుపుస్తకాలు తయారీ పై సోమవారం కలక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. పంపిణీ చేసిన పట్టాలు, పాసుపుస్తకాలు, రెవెన్యూ, ఫారెస్టు శాఖలు గ్రామాలకు సంబంధించి డాక్యుమెంటేషన్ రికార్డులను భద్రపరచాలన్నారు. గ్రామాల్లో ఎవరికి భూములు ఇచ్చారో వారి పాస్ బుక్ లు, టైటిల్ డీడ్స్, వారి ఫోటోలు రికార్డులలో భద్రపరచి ఉంచుకోవాలన్నారు. నిభందనల ప్రకారం అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. డాక్యుమెంటేషన్ ను రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు భద్రపరచాలని సూచించారు. గ్రామ సచివాలయం, తహసిల్దార్, ఆర్.డి.ఓ., సంబంధిత కార్యాలయాల్లో డాక్యుమెంటేషన్ నఖలు, ఫోటోలు పక్కాగ ఉండాలని ఆదేశించారు.

# అపోలో హాస్పిటల్స్ పోస్ట్-కోవిడ్ రికవరీ క్లినిక్‌లు ప్రారంభం

## కోవిడ్ నుండి కోలుకునీ, నిరంతర ప్రభావాలతో బాధపడుతున్న రోగులకు క్లినిక్‌లు సహాయం చేస్తాయి




విశాఖపట్నం : అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ఈ రోజు హాస్పిటల్స్ నెట్‌వర్క్ అంతటా పోస్ట్-కోవిడ్ రికవరీ క్లినిక్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. కోవిడ్ - 19 నుండి కోలుకున్న, అయితే సంక్రమణ యొక్క మధ్య మరియు దీర్ఘకాలిక నిరంతర ప్రభావాలతో బాధపడుతున్న రోగుల సంఖ్యను పోస్ట్-కోవిడ్ రికవరీ క్లినిక్స్ పరిష్కరిస్తుంది. కోవిడ్ రోగులలో 50% పైగా శ్వాస, ఛాతీ నొప్పి మరియు గుండె సమస్యలు, కీళ్ల నొప్పులు, దృష్టి సమస్యలు మరియు కరోనావైరస్ సంక్రమించిన కొన్ని నెలల తర్వాత జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు.

కోవిడ్ - 19 తరువాత రోగులతో వ్యవహరించడానికి మరియు వాటిని ఆరోగ్యానికి పునరుద్ధరించడానికి న్యూరోలాజిస్టులు మరియు రోగనిరోధక శాస్త్రవేత్తలతో సహా నిపుణుల బృందం పోస్ట్-కోవిడ్ రికవరీ క్లినిక్‌లను విశాఖపట్నం అపోలో హాస్పిటల్లో నిర్వహించబడుతుంది. విశాఖపట్నం అపోలో హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సమి మాట్లాడుతూ "మా ఆసుపత్రులలో కోవిడ్ - 19 నుండి కోలుకున్న చాలా మంది రోగులు వారు కలిగి ఉన్న లక్షణాల కోసం మమ్మల్ని

సంప్రదిస్తున్నారు మరియు వారికి ఎక్కడికి వెళ్ళాలో తెలియదు. కోవిడ్ - 19 నుండి కోలుకున్న రోగులు ఎదుర్కొంటున్న ఈ ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి, మేము పోస్ట్-కోవిడ్ రికవరీ క్లినిక్‌లను ప్రారంభించాము. పోస్ట్-కోవిడ్ సంరక్షణ కోసం ఈ ప్రత్యేకమైన క్లినిక్లు రోగులకు అవసరమైన ప్రత్యేక సంరక్షణకు కనెక్ట్ అవ్వడానికి సహాయపడతాయి. మేము మార్గదర్శకాలను నిర్దేశించాము మరియు రోగులకు సరైన చికిత్స లభించేలా వైద్యులకు శిక్షణ ఇచ్చాము. రోగులు కోవిడ్ - 19 యొక్క పరిణామాల నుండి పూర్తిగా కోలుకోవడానికి మరియు కోవిడ్ - 19 కి ముందు ఉన్నట్లుగా తిరిగి జీవించడానికి క్లినిక్‌లు సహాయపడతాయి.

కోవిడ్ - 19 శరీరంలోని అన్ని ముఖ్యమైన అవయవాలను ప్రభావితం చేస్తుంది. స్ట్రోక్ మరియు మయోకార్డియల్ ఇన్ఫాక్షన్ వంటి తీవ్రమైన సంఘటనలు కాకుండా, డయాబెటిస్ మరియు రక్తపోటు వంటి దీర్ఘకాలిక పరిస్థితులు పోస్ట్-కోవిడ్ సింద్రోమ్‌లో భాగం. పోస్ట్-కోవిడ్ రోగులలో అనేక ఆకస్మిక మరణాలు నివేదించబడ్డాయి మరియు వీటిలో ఎక్కువ భాగం తీవ్రమైన గుండె సంబంధిత సంఘటనలకు కారణమని చెప్పవచ్చు.

విశాఖపట్నం అపోలో హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సమి మాట్లాడుతూ కోవిడ్ - 19 ఊపిరితిత్తుల పైనే కాకుండా శరీరంలోని ఇతర అవయవాలపై దాడి చేస్తుంది మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను వదిలివేస్తుంది. తీవ్రమైన దశకు చికిత్స పూర్తయిన కొన్ని వారాల తరువాత కొన్ని వ్యక్తీకరణలు జరుగుతాయి. మరియు రోగి కోలుకొని తీవ్రమైన దశకు మించిన వ్యక్తుల శ్రేయస్సును ప్రభావితం చేస్తారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో దీర్ఘకాలిక సమస్యలు ఎక్కువగా కనిపిస్తుండగా, తేలికపాటి కేసు నుండి కోలుకున్న రోగులు కూడా వైరస్ యొక్క దీర్ఘకాలిక ప్రభావాలతో బాధపడవచ్చు. కొన్ని దీర్ఘకాలిక ప్రభావాలు తీవ్రమైనవి మరియు ప్రకృతిలో నిలిపివేయబడతాయి. ఈ ప్రత్యేకమైన క్లినిక్ రోగుల లక్షణాలను కొనసాగుతున్న ప్రాతిపదికన పర్యవేక్షించడానికి మరియు సకాలంలో వైద్య సహాయం అందించడానికి మాకు సహాయపడుతుంది.

విశాఖపట్నం అపోలో హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సమి మాట్లాడుతూ కోవిడ్ - 19 కి ముందు, మేము ఇప్పటికే 70% మరణాలకు కారణమైన ఎన్‌సిడి ల సునామిని ఎదుర్కొంటున్నాము. పోస్ట్-కోవిడ్ సింద్రోమ్ ఈ వ్యాధి భారాన్ని పెంచుతోంది మరియు ప్రత్యేక దృష్టితో పరిష్కరించకపోతే, మహమ్మారికి మించిన అనారోగ్యం మరియు మరణాల పెరుగుదలకు దారి తీస్తుంది, కోవిడ్ నుండి కోలుకున్న పెద్ద సంఖ్యలో దీర్ఘకాలిక అనారోగ్య వ్యక్తులతో. ప్రత్యేకమైన క్లినిక్‌లు పోస్ట్-కోవిడ్ సింద్రోమ్ యొక్క తీవ్రమైన భాగాలు మరింత అభివృద్ధి చెందకుండా నిరోధిస్తాయి మరియు రోగి-కేంద్రీకృత, సమగ్రమైన, టెలి-కన్సల్ట్ మరియు క్లినిక్ ఆధారిత కార్యక్రమం ద్వారా పోస్ట్- కోవిడ్ సింద్రోమ్‌లో భాగమైన దీర్ఘకాలిక పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహిస్తాయి. " వైజాగ్, చెన్నై, మదురై, హైదరాబాద్, బెంగళూరు, మైసూర్, కోల్‌కతా, భువనేశ్వర్, గువహతి, డెల్హి, ఇండోర్, లక్నో, ముంబై మరియు అహ్మదాబాద్‌లోని కోవిడ్ - 19 కి చికిత్స చేస్తున్న అపోలో ఆసుపత్రులలో పోస్ట్-కోవిడ్ రికవరీ క్లినిక్‌లు ప్రారంభంలో ప్రారంభించబడతాయి. క్లినిక్లను ఒక నర్సు సహాయంతో కుటుంబ వైద్యులతో కూడిన ప్రత్యేక బృందం నిర్వహిస్తుంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com